

## బోరంచ ఎత్తిపోతలతో మనూరు ,రేగోడు

# మండలాలు సస్యశ్యామలం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి. దామోదర్ రాజనర్సింహ
- రూ.430.50 లక్షలతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం రెండు ఫీల్డ్ గ్రావిటి మెయిన్స్‌కి శంకుస్థాపన.
- గ్రావిటీ మెయిల్ ద్వారా మనూరు మండలంలో 2900 ఎకరాలకు సాగునీరు
- రూ.259 లక్షలతో నిర్మించనున్న గ్రావిటీ మెయిన్ ద్వారా రేగోడు మండలంలో 500 ఎకరాలకు సాగు నీరు
- ఆరు మాసల్లో పనులు పూర్తి చేసి చెరువులు నింపాలి
- బోరంచ నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** మారుమూల నారాయణ ఖేడ్ నియోజకవర్గం బోరంచ లో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా రేగోడు మనూర్ మండలాలు సస్యశ్యామలం అవుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహన్నారు.

సోమవారం బోరంచలో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ మెయిన్స్ కు మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోరంచలో మొదటగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంపీ సురేష్ షట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లు జిల్లాలోని ప్రధాన దేవాలయమైన బోరంచ నల్ల పోచమ్మ దేవాలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ పూజారులు మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంజీరా నదిపై ఆలయ సమీపంలో నిర్మించనున్న బోరంచ ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ మెన్స్ కు మంత్రి శంకుస్థాపన చేశారు . రూ. 430.50 లక్షలతో నిర్మించనున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా మనూరు మండలంలో బోరంచ, టి లింగంపల్లి, తాటిపల్లి, సింధు గ్రామాలలో చెరువులు నింపడం ద్వారా 2900 ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. రు.259 లక్షలతో నిర్మించనున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా రేగోడు మండలంలోని రేగోడు, చౌటుపల్లి, మరుపల్లి, కొత్వాలపల్లి గ్రామాలలో చెరువులు నిందింపడం ద్వారా సుమారు 500 ఎకరాలకు సాగునీరందరున్నట్లు తెలిపారు. అనంతరం పంపు హౌస్ ను పరిశీలించి మోటర్ స్విచ్ ఆన్ చేసారు. ఈ రెండు ఫీల్డ్ మెయిన్ గ్రావిటీల ద్వారా 3400 ఎకరాలకు సాగునీరు అంది ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఇక్కడి పొలాలకు తగినంత నీరు అందడంతో స్థానిక



రైతులకు బంగారు పంటలు పండే అవకాశం కలుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పరిధి గ్రామాల ప్రజలు , రైతుల ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దుహదపడుతుందని ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని మంత్రి తెలిపారు. ఎత్తిపోతల పథకం నిర్మాణం ద్వారా ఈ ప్రాంత వ్యవసాయ పద్ధతులు మెరుగుపడతాయి, దీంతో రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది. తద్వారా రైతులు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మంత్రి తెలిపారు. బోరంచ ఎత్తిపోతల పథకం ద్వారా పంటలకు తగినంత నీరు అందుతుందని స్థానిక రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు రైతులకు పంటల సాగులో ఎప్పటికప్పుడు నీటిని అందించేలా సహకరిస్తుంది. ముఖ్యంగా, వర్షాభావంతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు ఇది రక్షణ కల్పించే ఒక పెద్ద మార్గం అవుతుంది. ఈ కార్యక్రమం పాల్గొన్న రైతులు ఈ పథకం ద్వారా పంటలకు నీటి లభ్యత పెరగడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చునని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోకచక్రవర్తి, డి ఎస్ పి వెంకట్ రెడ్డి, డి ఈ జలెందర్, ఏ ఈ విధ్యావతి, తహసీల్దార్ వెంకట స్వామి, ఈ ఈ విజయ కుమార్, నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.


# నవభూమి

## తెలంగాణ

### అనుబంధం

29 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in







## కుల గణనలో తెలంగాణ

# ఒక మోడల్

- ప్రజల అభిప్రాయానికి పట్టం కడుతాం
- నేడు మంగళవారం కలెక్టర్లతో కాన్ఫరెన్స్
- వచ్చే నెల 6 నుంచి కులగణన
- కులగణన పై సామాజిక వేత్తలు, మేధావులతో సమావేశమైన డిప్యూటీ సీఎం



**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో చేపట్టనున్న కుల గణన దేశవ్యాప్తంగా ఒక మోడల్ గా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సామాజికవేత్తలు, మేధావుల తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. కుల గణనలో చేయాల్సిన మార్పులు, చేర్పులు ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారితో సమాలోచనలు జరిపారు. రాష్ట్రంలో వచ్చే నెల 6 నుంచి చేపట్టనున్న కులగణనకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక, దిశా నిర్దేశం చేయడానికి నేడు (మంగళవారం) కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సమాచారం తీసుకునేందుకు ఇంకా ఎలాంటి ప్రశ్నలు వేస్తే బాగుంటుంది అని వారిని సలహాలు అడిగారు. రాష్ట్రవ్యాప్తంగా 300 మంది సామాజికవేత్తలు, మేధావులు, అభ్యుదయ వాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను, సందేశాలను పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. వీరితో పాటు కుల సంఘాలు, యువజన సంఘాలనుపిలిచి వారి అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు. వీరితో పాటు బీసీ కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఇతర భాగస్వాముల అభిప్రాయాలను సేకరిస్తామని వివరించారు. ప్రణాళిక శాఖ రూపొందించిన ప్రశ్న పత్రం సమగ్రంగా ఉందని సామాజికవేత్త యోగేంద్ర యాదవ్ లాంటి మేధావులు అభినందించిన విషయాన్ని ఈ సందర్భంగా వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేస్తామని ఎన్నికలకు ముందు కామారెడ్డి లో నిర్వహిం చిన బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో ప్రకటించామని, ఆ తర్వాత కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరిచామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన హామీని అమలు చేయడానికి కార్యరూపం తీసుకువచ్చామని తెలిపారు. పాత కమిషన్ కాలం ముగిసిన వారంలోపే కొత్త బీసీ కమిషన్ వేశామని, బీసీ సంక్షేమం అభ్యున్నతి పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని తెలిపారు. ఇప్పటికే నాలుగు జిల్లాల్లో 56 ఇండ్లు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కులగణన సర్వే పూర్తి చేసినట్టు తెలిపారు. న్యాయ పరమైన చిక్కులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ మురళి మనోహర్ సూచించారు. రోజుకు ఒక ఎన్యుమరేటర్ 15 ఇండ్లు సర్వే చేయడం భారం అవుతున్న నేపథ్యంలో ఆ సంఖ్యను పదికి కుదించాలని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సూచించారు. సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొఫెసర్ సింహాద్రి, సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూలన

2

# కందికొండ గుట్ట జాతర పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

## కందికొండ జాతర దృష్ట్యా భక్తులకు ఆటంకం కలుగరాదు

## కందికొండ గుట్టను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం







**కురవి అక్టోబర్ 28 నవభూమి:** కందగిరి జాతర సమీపిస్తున్న తరుణంలో కందికొండ గుట్ట వద్ద పరిసరాలను కొరవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు సోమవారం పరిశీలించారు. జాతర సమీపిస్తున్న తరణంలో అక్కడ పెండింగ్లో ఉన్న పనులను పరిశీలించారు పరిశీలించిన అనంతరం తదుపరి కార్యాచరణ పై స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రామచంద్రనాయక్ గారికి నివేదిక అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి మట్టి దిబ్బలు కొట్టుకుపోయి భక్తులకు ఇబ్బంది కలిగి అవకాశం ఉన్నందున వాటిని తక్షణమే పునర్దించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సుధాకర్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రజినీకాంత్,యువజన నాయకులు కోర్ని అనీల్,సినియర్ నాయకులు వేణు, మైనారిటి మండల అధ్యక్షులు సీరోల్ %డ% కురవి యాకూబ్ పాషా,మైబ్ పాషా,కందికొండ అధ్యక్షులు దువ్వ సైదులు,ఉపాధ్యక్షులు బత్తుల వీరన్న,మాజి సర్పంచ్ బొల్గొడ్డు హేమలత,సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**కురవి అక్టోబర్ 28 నవభూమి:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కురవిలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినమును పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకు కట్ చేసి ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొరివి పట్టణ అధ్యక్షులు ఎన్ రాజేందర్ కుమార్, తులసియా తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగయ్య, శ్యామల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, చిన్నం గణేష్, మాజీ సర్పంచ్ తుకారం నాయక్, కానుగంటి వీరన్న, కామెంట్ల ఆనందం, డాక్టర్ దాడిగల శరత్, బోడ శ్రీను, ఎరువుల వ్యాపారి రాము, బాలాజీ, బాధ వీరభద్రం మరియు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా గద్దె రాజు

**(రామకృష్ణాపూర్ అక్టోబర్ 28 నవభూమి)** క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గా గద్దె రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.రాజు మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి క్యాతనపల్లి మున్సిపాలిటికి బదిలీపై వచ్చారు.మురళీకృష్ణ చెన్నూరు మున్సిపాలిటీ కి బదిలీ అయ్యారు.



# పేదల గుడిసెలను క్రమబద్ధీకరించి పట్టాలివ్వాలి

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి





**కురవి అక్టోబర్ 28 నవభూమి:** పేదలు నిర్మించుకున్న గుడిసెలను క్రమబద్ధికరించి ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.కురవి శివారులోని గుడేస వాసుల సమావేశం లో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న పేదలకు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వకుండా తాత్సర్యం చేయడం సబబు కాదని హితవు పలికారు సిపిఐ ఆధ్వర్యం న సంవత్సర క్రితం పేదలు తిర్లపురం రెవిన్యూ శివారు అసైన్మెంట్ భూమిలో వేసుకున్న ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించి పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని కోరారు.

అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లను,రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందేలా గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య కన్నె వెంకన్న, కూర్యాల వీరన్న, మధు, మల్లమ్మ,అచ్చమ్మ జానకి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన

- ఎస్సై మహమ్మద్ గౌస్
- సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్



**నర్సాపూర్ నవభూమి :** అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై మహమ్మద్ గౌస్ , సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కొల్చారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాల మరియు కస్తూర్బా బాలికల విద్యాలయం నందు మహిళల రక్షణ–సైన్సు– మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సై గౌస్ ,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం




చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తార సింగ్ , ప్రిన్సిపల్స్ పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు కోతులతో పరేషాన్ అవుతున్న ప్రజలు

- ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలో కోతులు, కుక్కల సమస్య గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కోతుల సంఖ్య రోజు రోజుకి విపరీతంగా పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. బడికి వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మధ్యకాలంలో కోతుల ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. ఇండ్లలోకి చొరబడి మనుషులపై దాడి చేసి గాయపరచడం వంటివి తరచుగా జరుగుతున్నాయి. దీనితో పాటు కుక్కలు కూడా విచిత్రమైన వ్యాధి సోకి వీధుల వెంబట తిరుగుతున్నాయి, ఇండ్లలోకి చొరబడుతున్నాయి. కుక్కలు రహదారుల వెంట గుంపులు గుంపులుగా ఉండి చిన్నపిల్లలు వృద్ధులపై దాడి చేస్తున్నాయి.కొన్ని కుక్కలకు వింత వ్యాధి సోకడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ద్విచక్ర మహానాధారుల వెంట పరిగెడుతుండగా పలుసార్లు భయంతో వేగంగా వెళ్లి అదుపుతప్పి గాయాల పాలవుతున్నారు.ఓ వైపు కుక్కలు,మరోవైపు కోతులు ప్రజలకి ఇబ్బందులు కలగజేస్తున్న పాలన అధికారులు పట్టించుకోవడం లేదు పలుమార్లు ఫిర్యాదులు చేసిన లాభం లేకపోవడంతో రాస్తారోకో ధర్నాలు చేసైనా అధికారులు స్పందించేలా చేస్తామని ప్రజలు యువకులు హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామల్ల రాజ్ కుమార్, పూసాల కిరణ్, గుడిమల్ల రవీందర్, పుల్లూరి శ్రీహరి, కట్కూరి జీవన్, వేముల సాయికృష్ణ, బరిబద్దల నరేష్, బుర్ర అనిల్ గౌడ్, గద్దె రాంరెడ్డి (మాజీ సర్పంచ్), నంది శివ పాల్గొన్నారు.

# ఉట్నూర్ బస్ స్టేషన్‌లో రాజ్యమేలుతున్న సమస్యలు





**ఉట్నూర్, నవభూమి :-** ఉట్నూర్ బస్ స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. బస్టాండ్ చుట్టూ చెత్తాచెదారాలు ఈగలు దోమలు విజృంభిస్తున్నాయని ప్రయాణికులు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు ఉంటుండడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకుంటారు. వందలాది బస్సులు బస్ స్టేషన్ కు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, ఒంగోలు, గుంటూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులతో బస్ స్టేషన్ కళకళలాడుతుంటుంది. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సౌకర్యాలు కల్పించాల్సిన శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. బస్ స్టేషన్ లో ఉండాల్సిన మరుగుదొడ్లు ముత్రశాలాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. జన్నారం, లక్షట్పేట్, మంచిర్యాల, వెళ్లవలసిన ప్రయాణికుల ప్లాట్ఫార్మ్ వర్షం కురిసినప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్రాగు నీటి కోసం ఏర్పాటుచేసిన నీటి కుళాయి వద్ద అపరిశుభ్రంగా ఉంటుంది. సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి బస్ స్టేషన్ లో సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలి

## బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు




**జన్నారం,నవభూమి :-** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని కులగనన సర్వే తొందరగా చేపట్టాలని సోమవారం ఆదిలాబాద్ లో కమిషన్ చైర్మన్ కి మండల బీసీ కులల ఉద్యమ పోరాట సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు 15 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధపడాలని బిసి కులాల వారికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు జనాభా ప్రతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈసమావేశంలో బీసీ ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ శ్రీ కె ఏ నరసింహులు, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్ ఒల్లాల నరస గౌడ్, లక్షెట్టిపేట బీ సీ నాయకుడు హన్మాండ్ల శంకర్, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను లక్షాధికారిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ■ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**నవభూమి. మోమింపేట్. ప్రతినిదే-** మోమిన్ పెట్.. తెలంగాణ రాష్ట్రంలోనే చెరువులన్నిటిని సుందరీ కరణ మార్చి మత్స్య కార్మికులను జీవనోపాధి కల్పిస్తూ లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు సోమవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలోని నంది వాగు ప్రాజెక్ట్ లొ 100% రాయితీతో చేప పిల్లలను నంది వాగు ప్రాజెక్టులో వదిలారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో చెరువుల నిర్మాణం జరిగిందని కూడుకపోయిన చెరువులను పునరుద్ధరించి చెరువులను షష్యశ్యామలంగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు జిల్లాలోని కోటపల్లి ప్రాజెక్టు మరమతుల కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేసిన ఘనత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు అదేవిధంగా నంది వాగు ప్రాజెక్టుతో సహా తెలంగాణ ప్రాజెక్టులన్ని అధునేకరించి మత్స్య కార్మికులను జీవనో ఉపాధి కల్పించడమే మన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు రాష్ట్రంలోని ముదిరాజ్ సంఘాలు మత్స్య కార్మికులు సమన్వయంతో చేపలను పెంచుకొని జీవనోపాధి పొందాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుధీర్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు ఎఫ్ డి ఓ సౌజన్య ఏ డి ఈ వెంకన్న ఎఫ్ ఎఫ్ డి మునిందర్ వ్యవసాయ శాఖ అధికారి జయశంకర్ తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి ఎంపీడీవో విజయలక్ష్మి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు బోయిని రాజు ప్రధాన కార్యదర్శి అంబదాస్ ఎఫ్ఏ లు మహేష్ ప్రశాంత్ నర్సింలు నాయకులుతదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్కరణ సభలు జరపండి

## ■ నవంబర్ 1న కంబాలపల్లిలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి

## ■ సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి -**భూమికోసం భుక్తి కోసం దేశ ముక్తి కోసం నూతన ప్రజాస్వామ్య రాజ్యం పేరా బుడకపు ఎన్కౌంటర్లు గుండాలు మాఫియాల చేత అనారోగ్యాలతో అనేకమంది విప్లవకారులు విప్లవ ఉద్యమంలో అమరులయ్యారు వారి ఆశయ సాధన తుద కంట ముందుకు సాగుతామని నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన సంతాప సభలు స్మారక సభలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో కర పత్రలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల దారిలో ఎందరో అమరులు తమ రక్తంతో ఎర్ర జెండాను అనేక త్యాగాలతో నిర్మించిన విప్లవ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో అసమాన త్యాగాలు చేశారని ఇవాళ దేశం గురించి మాట్లాడే వాళ్ళందరూ దేశ ద్రోహు లయ్యారని ప్రజా ఉద్యమాలు టెర్రరిజం అయిపోయాయి ఏ ప్రభుత్వంలో నైనా ప్రభుత్వం అనుసరించే రాజకీయ ఆర్థిక విధానాలపై నే ఫలితాలు ఆధారపడి ఉంటాయి .మోడీ ప్రభుత్వం బడా భూస్వామ్య సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడి విధేయతతో ఊడిగం చేస్తుందని ఆయన అన్నారు .మోడీ ప్రభుత్వం తన పాలనలో అబద్దా లకు దోపిడీకి అవినీతికి అణిచివేతకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని వాగ్దానాల వరద పారించారు తప్ప ఆచరణలో వాస్తవ రూపం దాల్చలేదని ఆకలి విద్య అనారోగ్యం మౌలిక సదుపాయాలు ఉపాధి కల్పన వంటి ప్రాథమిక సమస్యలు పరిష్కరించ లేకపోయారని దేశాన్ని తిరోగమన బాట పట్టించారని ఆర్థిక నేరగాల పై చర్యలంటూ అక్కున చేర్చుకున్నారని చట్టాలను చుట్టాలుగా మార్చుకున్నారని ప్రశ్నిస్తున్న గొంతులను నులిమేరని మోడీ పరిపాలన కార్పోరేట్లకు ఉపయోగ తప్ప సామాన్యులకు భారంగా కొనసాగుతున్నదని అందుకే ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే వడ భూస్వామ్య బూర్జువా.సామ్రాజ్యవాద మతతత్వ పాలకుల కూటమికి.వ్యతిరేకంగా ప్రజాతంత్ర ఉద్యమాన్ని చేపట్టి విజయవంతం చేసుకోవడమే ప్రజల ముందున్న ఏకైక మార్గం అని అందుకని నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్కరణ సభలు వర్ధంతి సభలు విస్తృతంగా నిర్వహించవలసిందిగా ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపు నిస్తున్నాం నవంబర్ 1న మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో కామ్రేడ్స్ సురేషన్న సైదులు స్మారక బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ నాయకులు బట్టు చైతన్య సామ పాపయ్య బోనగిరి మధు తెల బోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్ తెలబోయిన కృష్ణ విజయ్ శ్యామ్ సుష్మ%శీ%త్ తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్, కేటీఆర్ బామ్మర్ది ఇంటిపై సోదాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దౌర్జన్యం

## ■ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లావుడ్యా రాములు నాయక్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎలాంటి కారణం, ముందస్తు వారెంట్ లేకుండా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటిపై, కేటీఆర్ బామ్మర్ది ఫామ్ హౌస్ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల చేత ఎలా సోదాలు చేయిస్తారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లావుడ్యా రాములు నాయక్ ప్రశ్నించారు. సోమవారం ఈమెరకు ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్ష పార్టీపై నేతల ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ప్రతిపక్షాలపై కాంగ్రెస్ సర్కార్ కుట్రపూరితంగా పోలీసులతో దాడి చేయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ఇంటిపై కూడా దౌర్జన్యంగా దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కేటీఆర్ పై దాడులకు తెగబడుతుందని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక డైవర్ట్ పాలిటిక్స్ కు కాంగ్రెస్ తెరలేపిందని పేర్కొన్నారు. ఎక్కడో ఏదో జరిగితే అది కేటీఆర్ కి ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించ్చారు. రేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయని, రేవంత్ సోదరులపై ఇండ్లపై కూడా పోలీసులు ఇలాగే చేసే ధైర్యం ఉందా అని,ప్రజాస్వామ్యాన్ని కాపాడే మీరు ఈ విధంగా ప్రవర్తించడం వ్యవస్థకు మంచిది కాదని రాములు నాయక్ హితువు పలికారు.

# కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయకత్వ లక్షణాలపై అవగాహన




**వాజేడు అక్టోబర్ 28 నవభూమి:-** మండల కేంద్రంలో పేరూరు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వ్యక్తిత్వం మరియు విద్యార్థుల్లో న్యాయకత్వ లక్షణాలపై కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు వి.నారాయణ పాల్గొని విద్యార్థుల హక్కులు గురించి తెలియజేశారు. విద్యార్థులు పార్లమెంట్ యొక్క ఉపయోగాలను తెలియజేశారు. విద్యార్థులు సక్రమంగా చదువుకొని జ్ఞానం పెంపొందించుకోవాలని విద్యార్థులు పార్లమెంట్ లో ఉన్న పదవుల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందాలని తెలియజేశారు. కష్టపడి చదువుకుంటేనే మంచి ఉద్యోగాలలో స్థిరపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాఫెడ్ స్వచ్ఛంద సేవ సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ జి.కామేష్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి.హనుమంతు యానిమేటర్స్ కే. ప్రసాద్, సిహెచ్ భాస్కర్, సిహెచ్ రమాదేవి, పి.స్వరూప, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి నవభూమి:** ప్రజావాణి లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలనిఅధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తు లను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాల ని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లోధరణిసమస్యలు-30, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు-14,పింఛన్లు-02, ఎంప్లాయ్మెంట్-01,రుణమాఫీ-03,ఇతర సమస్యలు 36 మొత్తం-86 దరఖాస్తుల స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# పెళ్లి భారాత్‌లో యువకుల మధ్య ఘర్షణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 ( నవభూమి):** భీమారం గ్రామంలో నిన్న రాత్రి పెళ్లి బారాత్ లో కొందరు యువకుల మధ్య జరిగిన గొడవ విషయం లో ఈరోజు మధ్యాహ్నం సమయం లో అట్టి యువకులు రెండు వర్గాలుగా ఏర్పడి భీమారం బస్టాండ్ లో ప్రజా శాంతికి భంగం కలిగించే విదంగా, బహిరంగంగా గొడవ పడటం తో భీమారం కు చెందిన- గొడవలో పాల్గొన్న 8 మంది యువకుల మీద డ్యూటీ లో ఉన్న హోంగార్డ్ సంతోష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్. ఐ, శ్వేతా.

# సిపిఎం మూడో జిల్లా మహాసభ లోగో సిపిఎం నాయకులతో కలిసి ఆవిష్కరించిన తూముకుంట భాస్కర్ రెడ్డి

- నవంబర్ 10 న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి..



**వీపనగండ్ల అక్టోబర్ 28 నవభూమి-** సిపిఎం సీనియర్ నాయకులు తూము కుంట భాస్కర్ రెడ్డి సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ మండల కార్యాలయంలో జిల్లా మహాసభ లోగో ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తూము కుంట భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,,సిపిఎం వనపర్తి జిల్లా మూడో మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10, 11వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పదో తేదీన బహిరంగ సభ కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో ప్రజలు కార్మికులు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమస్యలపై చర్చించారు. అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి నిత్యవసర ధరలు విపరీతంగా పెంచడం జరిగింది, దీనివల్ల సాధారణ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రైతులకు కనీస మద్దతు చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సందర్భంగా అందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పిన నేటి వరకు చేయడం లేదు, రైతు భరోసా కూడా అమలు కావడం లేదు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తూముకుంట భాస్కర్ రెడ్డి,మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎన్ బాలస్వామి, పెద్ద కాజా, సిహెచ్ వెంకటయ్య, నాయకులు దయ్యపు మురళి, జక్కుల ఆశన్న, ఈశ్వర్,వెంకటేశ్వర్లు గౌడ్, మందపురం నరసింహ, రామన్ గౌడ్, టపా నరసింహ, రామకృష్ణ, నవీన్, పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అవినీతి అధికారులను కాపాడుతున్నది ఎవరూ.?

- నిష్పక్షపాత విచారణ కోసం కేసును సీబీఐకి అప్పగించాలని బిఎస్పీ ధర్నా.



**నాగర్ కర్నూల్,అక్టోబర్ 28,(నవభూమిన్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోనీ ఎంపీడీవో ఆఫీస్ నుండి డా.బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వరకూ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇ ధర్నా కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న,జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్,అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోనీ మున్సిపాలిటీ ఆఫీస్ లో జరిగిన అవినీతిపై ఎంఎల్ఏ,ఎంపీ,ఎంఎల్సీ లు ఎందుకూ మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఒక కోటి ఎనిమిది లక్షల రూపాయల అవినీతి జరిగిందని అంటున్నారు కానీ అంతకంటే ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపించారు. బిఎస్పీ పార్టీ ప్రభుత్వం ముందు 4 డిమాండ్లను ఉంచుతుందని పేర్కొన్నారు. 1) అవినీతి అధికారులపై తక్షణమే %ఖీ×=% నమోదు చేసి, జైలుకు పంపాలనీ కోరారు. 2) ఇప్పుడు బయటకు వెల్లడించిన ఒక కోటి ఎనిమిది లక్షల రూపాయలను వెంటనే రికవరీ చేయాలనీ అన్నారు. 3) ప్రస్తుతం విచారణ అధికారి ఉన్న మున్సిపల్ కమీషనర్ ను, ఆ బాధ్యతల నుండి తప్పించి - విచారణ అధికారిగా వేరే అధికారిని నియమించాలని స్పష్టం చేశారు.
4) నిష్పక్షపాత విచారణ కోసం కేసును %జదీ×% కి అప్పగించాలని డిమాండ్ చేశారు.

అట్లాగే స్థానిక కౌన్సిలర్ల కార్లల్లో డీజిల్ కొట్టించిన మాజీ మున్సిపల్ కమీషనర్లపై కూడా విచారణ జరపాలని తెలిపారు. అవినీతి అధికారులపై పూర్తి విచారణ జరిపి, ప్రజాధనాన్ని పూర్తిగా రికవరీ చేసే వరకూ బిఎస్పీ పార్టీ వివిధ రూపాల్లో, దశల వారీ పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు సి. కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి ఎం.నాగేష్ (మాజీ డిప్యూటీ సర్పంచ్,నల్లవెల్లి), ఉపాధ్యక్షులు ఎ.పరుశరామ్, కార్యదర్శి బి.ఆంజనేయులు, కోశాధికారి బి.భాస్కర్, మండలాల అధ్యక్షులు పి. రాంచందర్, బాల నాగులు, లక్ష్మణ్, టౌన్ అధ్యక్షులు మధు, టౌన్ ఉపాధ్యక్షులు బాల నాగయ్య, నాయకులు శేఖర్, శ్రీను, మల్లేష్, మొఘులాల్, వెంకటేష్, రమేష్, రావణ్ లతో పాటు బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా చేపట్టండి

- మక్తల్ మెంబర్ షిప్ ఇంచార్జిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య
- మక్తల్ నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అందే బాబాయ్య



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ అందే బాబాయ్య మక్తల్ ఇంచార్జీగా రాష్ట్ర పార్టీ నియమించినందున, అందే బాబయ్య మక్తల్ నియోజక వర్గంలో ఆయన పర్యటించారు మక్తల్ మునిసిపాలిటీ మక్తల్ మండలం, మగనూరు మండలం, కృష్ణ మండలం ఉత్కూర్ మండలంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందే బాబాయ్య పాల్గొన్నారు. అందే బాబాయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో మోదీ హయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీలో చేరేలా కృషి చేయాలన్నారు. యువత మోదీని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పని చేయాలన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంద న్నారు. స్వచ్ఛందంగా ప్రజలు బీజేపీ సభ్యత్వం తీసుకుంటున్నారని, ప్రజల్లో మోదీ గారిపై విశ్వాసం, నమ్మకం,ప్రేమ ప్రజలకు వున్నాయని ఆయన తెలిపారు. కేవలం రెండు సీట్లతో ఈరోజు మూడు పర్యాయాలు నరేంద్రమోదీ ప్రధానిగా ప్రజలు గెలిపించారని,అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా బీజేపీ పార్టీ పనిచేస్తుందని అందుకే ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వాలు కల్గిన పార్టీగా బీజేపీ వుందని ప్రజలు ఆ విధంగా రోజు రోజుకి బీజేపీ పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమం కేశంపేట మండల పద్మ కృష్ణయ్య మక్తల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నరేందర్ ముదిరాజ్ బ్యాట్రి రాజు టప్ప శీను మాగనూరు మండల అధ్యక్షులు నారాయణ యాదవ్ కృష్ణ మండలం అధ్యక్షులు శ్రీనివాస్లు మక్తల్ మండలం అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ ఉత్కూర్ మండలం రమేష్ ముదిరాజ్ బి జె భాస్కర్ ఉత్కూరు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి


# నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: సిఐ శశిధర్ రెడ్డి

**(రామకృష్ణాపూర్ అక్టోబర్ 28 నవభూమి)** దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని,నిబంధనలు పాటించాలని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా అనుమతి లేకుండా బాణసంచా ఇళ్లల్లో షాపులలో జన సముదాయాల మధ్య గోదాములలో నిల్వ చేసిన, లైసెన్స్ లేకుండా అనధికార విక్రయాలు జరిపిన,బాణసంచా విక్రయించే దుకాణదారులు పోలీసుల సూచనలు,నియమ నిబంధనలను పాటించకపోయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ కచ్చితంగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డిసిపి ఆదేశాలతో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### ఉప్పల ట్రస్ట్ చైర్మన్,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్





**కల్వకుర్తి, తల కొండపల్లి,అక్టోబర్ 28,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి) :-** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండ పల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కమటం వెంకటయ్య, అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ ద్వారా 3,000 (మూడువేల రూపాయలు) మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరపున 2,000 (రెండు వేల రూపాయలు) మొత్తం 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు,పాండురంగయ్య,విష్ణు,ఎల్లయ్య,అసత్, శ్రీనివాసులు,జంగయ్య,హుస్సేన్,ఐలయ్య, ఈదమయ్య,శ్రీశైలం,జహంగీర్ మరియు గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరులో హెల్త్ క్యాంప్




**వాజేడు అక్టోబర్ 28 నవభూమి :-** మండల కేంద్రంలో పేరూరు రైతు వేదిక వద్ద ఓలం బాండు కంపెనీ ఏజెంట్ సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ క్యాంపు నిర్వహించి రైతులకు వైద్యాధికారి ఉదయ్ బిపి, షుగరు, డయాబెటిస్, థైరాయిడ్ వంటి రక్త పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశారు.వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు మాస్కు హెల్మెట్ ధరించి చేతులకు బ్లౌజులు పెట్టుకొని మందులు పిచికారి చేయాలని ఆయన తెలిపారు అనంతరం చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. అలాగే రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఓలం బాండ్ కంపెనీ యజమాన్యం మాట్లాడుతూ రైతులు యూట్యూబ్ చానల్లో చూసి మందులు పిచికారి చేయకూడదని తెలిపారు. మందుల షాప్ వద్దకు వెళ్లి తెగుళ్లు, పురుగు,మందులను అడిగి తెలుసుకొని పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓలం బాండు ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ రైతులు, పాల్గొన్నారు.

# మత్స్య కార్మికుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ■ తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్







**మోమిన్‌పేట అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి-** చెరువులపై ఆధారపడ్డ మత్స్యకారులు తమ జీవనోపాధిని మెరుగుపరిచేందుకు, మత్స్య కారుల ఆర్థిక అభివృది కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారుసోమవారం మోమిన్ పేట మండల కేంద్రంలోని నంది వాగు చెరువులో ప్రజా ప్రతి నిధులు, అధికారులతో కలిసి సభాపతి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సభాపతి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లాలోని చెరువులను సర్వ్ చేయి%శీ%ఛి చేపలు వదిలేందుకు చర్యలు తీసుకుంటున్నామని, చెరువుల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు సుందరీకరణ కు చర్యలు తీసుకుంటున్నట్లు సభాపతి తెలిపారు. జిల్లాలోని వికారాబాద్ నియోజక వర్గంలో 940 మందితో కూడిన 25 మత్స్యకార సంఘాలున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో వర్షాలు కురియడం వల్ల జిల్లాలో చిన్న, పెద్ద చెరువులతో పాటు నియోజవర్గం లోని 146 చెరువుల్లో ప్రతి సంవత్సరం 19 లక్షల చేప పిల్లలు 11 లక్షల కర్చుతో చేపలను వదిలేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, మత్స్య శాఖ అధికారి వెంకన్న, ఎఫ్ డి ఓ సౌజన్య మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్ ఎం పి డి ఓ విజయలక్ష్మి, తహసిల్దార్ మనోహర చక్రవర్తి , మత్స్య కార్మిక పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు బోయిని రాజు బోయిని అంబదాస్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో
# 1'14 కోట్ల రూపాయలతో దుకాణం సముదాయాలు నిర్మాణం

### ■ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







**వికారాబాద్ అక్టోబర్ 28 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో రూ. 1.14 కోట్లతో నూతనంగా నిర్మించే 24 దుకాణాల సముదాయానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ .సోమవారము వికారాబాద్ మార్కెట్ కమిటీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇక్కడే ఖర్చు చేసుకోవచ్చని, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అనుమతులు ఇచ్చారని , అవసరమైన పనులు చేసుకోవాలని, మార్కెట్ లో అవసరమైన ఇతర వసతులకు కూడా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. వచ్చే అయిదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గాన్ని భారీ ఎత్తున అభివృద్ధి చేస్తాను.

ఈ సందర్బంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు .

రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను అమలు చేస్తారు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే వరకు విశ్రమించరు అన్నారు.వుడా ఏర్పాటుతో జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగబోతుందన్నారు. పట్టణాలు, గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ కుమార్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి సత్యనారాయణ డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ రత్నారెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ వివిధ గ్రామాల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు

# పీహెచ్సీని తనిఖీ చేసిన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

**టేకులపల్లి అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇక్కడ అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. సరిపడా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి వివిఎం తనిఖీ చేశారు. మండలంలో నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకొని ఇబ్బంది ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని, గర్భిణీల నమోదు చాలా తక్కువగా ఉందని, దీనిని మెరుగుపరచుకోవాలని, అలాగే క్షేత్రస్థాయిలోని సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సిబ్బంది కొరతను డిఐఓ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ దినేష్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ విజయ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై దాడి సహించం

- ప్రజా సమస్యలు పరిష్కరించాలి
- ప్రశ్నించే హక్కులకు గ్యారెంటీ ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్య
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి -** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పై దాడి సహించేది లేదని ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రశ్నించే హక్కులకు గ్యారెంటీ ఇవ్వాలని హైదరాబాదులో ఐదుగురు కంటే ఎక్కువగా గుమి కూడ వద్దని నిరసనలు ధర్నాలు రాస్తారోకోలు ఆందోళన చేయవద్దని పోలీస్ కమిషనర్ ఆనంద్ పేరుతో ఇచ్చిన ఆదేశాలు అప్రజా స్వామీ కంగా ఉన్నాయని ఇవేం ఆదేశాలు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య ప్రశ్నించారు సోమవారం మహబూబాబాద్ లో పెరుమాండ్ల జగన్నాథం భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ వీరయ్య మాట్లాడారు కమిషనర్ ఇచ్చిన ఆదేశాలు ప్రమాదకరంగా ఉన్నాయని మహానగరంలో ధర్నాలు బహిరంగ ప్రదర్శనలు సభలు సమావేశాలు ధర్నాలు చేయవద్దని కనీసం సైగలు కూడా చేయవద్దని ఇచ్చిన ఆదేశాలకు అర్థం ఏమిటో అర్థం కావడం లేదని ప్రశ్నించారు మనం ఏ పాలనలో ఉన్నాం ఏ ప్రభుత్వంలో ఉన్నాం అని విమర్శించారు ఈ ఆదేశాలు హైదరాబాద్ వరకే పరిమితం అని చెప్పవచ్చు అని కానీ గతంలో ఇచ్చిన అన్ని ఆదేశాలు రాష్ట్రం వ్యాప్తంగా అమలు అవుతున్నాయని అన్నారు గతంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశలు మధ్యాహ్న భోజన కార్మికులు ప్రదర్శనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ వారు హైదరాబాద్ వెళ్లకుండా జిల్లాలో ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారని హైదరాబాదులో రైలు దిగగానే ధర్నా చౌక్ వెళ్లకుండా అడ్డుకున్నారని అన్నారు నిర్బంధం నియంతృత్వం వలన ఆయా కార్మికులు ఎవరు 20, 30 మందికి మించి ధర్నా చౌక్ వెళ్లలేకపోయారని అన్నారు ధర్నా చౌక్ అనేది ఫంక్షన్ హాల్ గా మారిందని ఉదయం ఒక ధర్నా మధ్యాహ్నం ఒక ధర్నా సాయంత్రం ఇంకో ధర్నా నిర్వహించుకోమని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు ఇప్పటికే ప్రజల్లో విపరీతమైన అసంతృప్తి పెరుగుతుందని అన్నారు గురుకుల పాఠశాల భవనాలకు ప్రభుత్వం అద్దెలు చెల్లించకపోవడంతో యజమానులు భవనాలకు తాళాలు విద్యార్థులు గత్యంతరం లేని పరిస్థితిలో రోడ్డు ఎక్కారని అన్నారు కాంగ్రెస్ పాలన కూడా టిఆర్ఎస్ లాగా ఉందని భిన్నంగా ఏమీ లేదని అన్నారు లక్షలాది మంది విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వలేదని కళాశాలకు డబ్బులు లేకపోవడంతో పరీక్షలు రాయడానికి హాల్ టికెట్ ఇవ్వకపోవడంతో ఆ విద్యార్థులు ఆ విద్యార్థుల కుటుంబాలు అనేక అవస్థలు పడ్డారని ఆందోళనకు గురయ్యారని అన్నారు దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు ప్రభుత్వం తప్పుడు జీవోలు ఇవ్వడం మూలంగా విద్యార్థులు నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు గ్రూప్ వన్ విద్యార్థుల పాలిట 29వ జీవో నెంబర్ దుర్మార్గంగా మారిన అన్నారు గత్యంతరం లేని పరిస్థితిలో గ్రూప్ లోని విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని అన్నారు గ్రూప్ వన్ విద్యార్థులపై లాఠీ ఉపయోగించి అరెస్టు చేసి కేసులు పెట్టారని ప్రభుత్వానికి ఎందుకు ఇంత మొండితనం అని ప్రశ్నించారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్ లో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ రాత్రి పగలు పనిచేయాలని వ్యవసాయం చేయాలని పండ్లతోటలు పనిచేయాలని ఇచ్చిన జీవో బానిసత్వాన్ని ప్రోత్సహించే విధంగా ఉందని విమర్శించారు పోలీస్ కానిస్టేబుల్ కుటుంబాలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేశారని ఇదేం ప్రభుత్వం అని ప్రశ్నిస్తున్నారని పోలీసులు కానిస్టేబుల్ లేక అడ్డా మీద కూలీలా అని అడుగుతున్నారని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు జీవోలో ఫలితంగానే విద్యార్థులు నిరుద్యోగులు పోలీస్ కుటుంబాలు రోడ్లమీద పడ్డాయని అన్నారు ఇళ్లస్థలాల కోసం తెలంగాణ వ్యాప్తంగా 8 సంవత్సరాలుగా పేదల పోరాటం చేస్తున్నారని అన్నారు తెలంగాణ వ్యాప్తంగా 22 జిల్లాల్లో ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసి నివసిస్తున్న పేదలకు నేటికీ పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు మహబూబాబాద్ లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన పేదలపై టిఆర్ఎస్ ప్రభుత్వం 19సార్లు దాడి చేసి ధ్వంసం చేసి లాటి ప్రయోగించి అరెస్ట్ చేసి కేసులు పెట్టి జైలుకు పంపారని పదిమంది మహిళలను అర్ధరాత్రి అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి జైలుకు పంపారని ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు గుడిసెల పోరాటంలో రాష్ట్ర నాయకులు కూడా జైలుకు పంపారని అన్నారు వాసులపై రాష్ట్ర ప్రజలపై పోలీసు నిర్బంధం కొనసాగుతుందని అన్నారు జైలు పాలైన గుడికి వాసులను పరామర్శించేందుకు రాష్ట్ర నాయకులు బస్సులో వెళ్తుండగా పోలీసులు బస్సులను కూడా అడ్డుకున్నారని ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ప్రశ్నించారు అధికారంలోకి రాగానే వంద రోజులలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్ ప్రభుత్వం ఎక్కడా అని ప్రశ్నించారు రాష్ట్రంలో మహిళా బస్సు తప్ప మరో సంక్షేమ పథకం లేదని అన్నారు ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని చెప్పి చేసేది ఇదేనా అని ప్రశ్నించారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల్లో తిరుగుతూ అక్కడ జిల్లా కేంద్రాలలో ప్రధాన దేవాలయాల లో ఉన్న దేవుళ్ళపై ఒట్టేసి మరీ చెప్పాడని ఆగస్టు 15 నాటికి 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పారని ఇప్పటికి కేవలం 17 వేల కోట్లు మాత్రమే చేశారని మిగిలిన రైతుల రుణమాఫీ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు రైతుబంధు ఎకరానికి మూడు వేలు పెంచి రైతు భరోసా పేరుతో ఇస్తానని చెప్పిన డబ్బులు ఎక్కడ ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచిందని వర్షాకాలం సీజన్ వేసిందని ఇప్పటికీ రైతుబంధు రాలేదని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వచ్చే వర్షాకాలం నుంచి అమలు చేస్తాను అని చెబుతున్నారని ఇప్పటికే రైతులకు పూర్తిగా రుణమాఫీ జరగలేదని రైతుబంధు రాలేదని ఇదేనా ప్రజాస్వామ్యం ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు రైతుబంధు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవని చెబుతున్నారని హామీలు వాగ్దానాలు ఇచ్చేటప్పుడు తెలియదా అని ప్రశ్నించారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇస్తానని చెప్పిన మహిళా పథకం 2500 ఏమి అయ్యాయని ప్రశ్నించారు ఆ పథకానికి నేటికీ రూపురేఖలు లేవని అన్నారు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ ధోరణి నియంతృత విధంగా ఉందని ప్రమాదకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు కెసిఆర్ అహంభావ వల్లనే ఓడిపోయారని అన్నారని సంక్షేమ పథకాలు అమలు చేస్తే వినతి పత్రాలు తీసుకోవడానికి సమయం లేదని ప్రజా సమస్యలు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రశ్నించింది అని అన్నారు పోలీసు నిర్బంధం ప్రభుత్వ నియంతృత్వం పేరుతో ప్రజాస్వామ్య హక్కుల పై రేవంత్ ప్రభుత్వం వేటు వేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి అప్రజా స్వామీక ధోరణి సహించేది లేదని అన్నారు రాష్ట్రంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కు ధర్నాలు ఆందోళన చేసే హక్కు లేదంటే సిపిఎం చూస్తూ ఊరుకోదు అన్నారు హైదరాబాదు వరకే ధర్నాలు రాస్తారోకోలు చేయవద్దు అని ఆదేశాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పవచ్చునని ఎందుకు చేశారని వాళ్లు మాత్రం మనుషులు కాదా అని అన్నారు గతంలో కొన్ని విధానాలు హైదరాబాద్ వరకే పరిమితం అన్నారని ఆ విధానాలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు అవుతున్నాయని అన్నారు హైడ్రాను హైదరాబాద్ వరకే అన్నారని కానీ రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ కొనసాగుతున్నాయని ప్రజలకు నోటీసులు ఇస్తున్నారని కూల్చివేతలు చేస్తున్నారని, మహబూబ్నగర్ లో వికలాంగులకు 12 సంవత్సరాల కోసం ప్రభుత్వం పట్టాలు ఇచ్చినప్పటికీ ఈ ప్రభుత్వం వారి గృహాలను కూల్చివేసింది అని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు ముత్యాలుగా ఉన్నాయని చేతులతో లాఠీలు ప్రయోగిస్తున్నారని ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నాయి ప్రజల తిరుగుబాటు తప్పదని ఆ తిరుగుబాటుకు సిపిఎం నాయకత్వం వహిస్తుందని అన్యాయానికి గురైన ప్రజలకు ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు ప్రజా పోరాటాలను ప్రభుత్వ నియంతృత్వం పోలీసు నిర్బంధం అడ్డుకోలేవని అన్నారు గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ పోరాట ఫలితంగా విద్యుత్ ఛార్జీలు పెరగలేదని గుర్తు చేశారు వైయస్సార్ ప్రభుత్వంలో భూ పంపిణీ కోసం జరిగిన పోరాటాన్ని గుర్తు చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేయాలని పొరపాట్లు సరిదిద్దుకోవాలని పోలీస్ నిర్బంధాన్ని విడనాడాలని ఆందోళనకు వ్యతిరేకంగా ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ప్రజల హక్కుల ను ప్రజా పోరాటాలను గౌరవించాలని నిరసన తెలిపే హక్కును కొనసాగించాలని వీరయ్య డిమాండ్ చేశారు

**ప్రభుత్వ భూములు సర్వే చేసి వెలికి తీయాలి**
**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే చేసి ఆక్రమణలో ఉన్న భూములు వెలికి తీసి పేదలకు పెంచాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఈ 11 నెలల కాలంలో ఒక బస్సు తప్ప ఏ ఒక్కటి నెరవేరలేదు అన్నారు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఆశ పెట్టిన ప్రభుత్వం నేటికీ అతిగతి లేదన్నారు కాంగ్రెస్ కార్యకర్తలతోనే ఇందిరమ్మ కమిటీలు వేసి పేదల గృహాలను కార్యాలను చూస్తున్నారని విమర్శించారు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల స్థలాలు లేని పేదలు 31 లక్షల మంది ఉన్నారని అన్నారు ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలకు పేరుతో ఒక నియోజకవర్గానికి 3500 ఇస్తామని చెబుతుందని రాష్ట్రవ్యాప్తంగా కేవలం 119 నియోజకవర్గాలలో 4 లక్షల పదహారు వేల ,500 ఇండ్లు మాత్రమే వస్తాయని మిగిలిన పేదల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు తెలంగాణలో హైదరాబాద్కు నాగార్జున యంగ్ కన్వెన్షన్ కూల్చి వేస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములు బంజరయ భూములు సీలింగ్ భూములు భూ అక్రమార్కులు భూస్వాములు కబ్జాలలో ఉన్నాయని అన్నారు కబ్జా గురైన అన్ని ప్రభుత్వ భూములు వెలికి తీయాలని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 22 జిల్లాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చెర నుండి కాపాడి గుడిసెలు వేయించిందని అన్నారు ఆ పేదలపై నాడు టీ ఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తూ కూల్చివేతలు కేసులు జైలు విధానాలు కొనసాగిస్తుందని విమర్శించారు ప్రభుత్వ భూములు అన్ని వెలికి తీసి సిపిఎం ఆధ్వర్యంలో పేదలకు ఎర్రజెండాలు పాతిస్తామని హెచ్చరించారు నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు డబుల్ గృహాలు దళిత గిరిజనులకు భూ పంపిణీ పేరుతో పది సంవత్సరాలు కాలం గడిపిందని నేను కాంగ్రెస్ పరిస్థితి కూడా అలాగే ఉందని 11 నెలలు గడిచిన ఏ ఒక్క సంక్షేమ పథకం కొనసాగింది లేదని విమర్శించారు ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు ప్రజా ఉద్యమాలకు సిపిఎం నాయకత్వం వహిస్తుందని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు గునిగంటి రాజన్న అల్వాల వీరయ్య శెట్టి వెంకన్న కందునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# షాద్‌నగర్ బీఎస్పీ ప్రధాన కార్యదర్శిగా తుప్పరి కుమార్

- నియామక పత్రాన్ని అందజేసిన రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) షాద్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తుప్పరి కుమార్ నియమితులయ్యారు. ఫరూక్ నగర్ మండలంలోని వెల్ జర్ల గ్రామానికి చెందిన తుప్పరి కుమార్ ఈ పదవిలో నియమితులయ్యారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దొడ్డి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు సొంటే శ్రీనివాస్, సీనియర్ నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుప్పరి కుమార్ మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆశ భావం వ్యక్తం చేశారు.కష్టపడే నాయకులకు పార్టీ గుర్తింపు ఉంటుందని, తన నియామకానికి కారకులైన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ నియామకం షాద్ నగర్ బహుజన్ సమాజ్ పార్టీకి కొత్త శక్తి చేకూర్చే అవకాశం కల్పించారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండేటి నర్సింలు, మణుగూరు రాంప్రసాద్ గౌడ్, గాదెపాక మోజెస్, ఎర్ర రాధాకృష్ణ, కొండేటి మహేందర్, శివగల ఆంజనేయులు, నీరటి రాజు, కొండేటి శరత్ తదితరులు పాల్గొన్నారు.



## గోపాల్ దిన్నే రిజర్వాయర్లో నాయకులలో కలిసి చేపలు వదిలిన మత్స్యశాఖ అధికార భరత్



**వీపనగండ్ల అక్టోబర్ 29 నవభూమి** ప్రభుత్వం 50 శాతం అందించే చేప పిల్లలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్ అధికారి భరత్ అన్నారు, సోమవారం మండలంలోని వీపనగండ్ల గ్రామంలో లోని చేప పిల్లలను గోపాలదిన్నె రిజర్వాయర్లో 1,80,000 పిల్లలు ఊర చెరువులో 30000 మాదిరెడ్డి కుంటలో వదలడం జరిగిందని అన్నారు ఆయా చెరువుల్లో రవుటా, మోసు, బొచ్చ, తదితర మూడు రకాల చేపలు పిల్లలను గ్రామా మత్స్యకారుల సహకార సంఘం నాయకుల సభ్యుల సమక్షంలో వదలడం జరిగిందన్నారు ఈ సంవత్సరం 50% మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చాయని తెలిపారు మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదల బీరయ్య, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు సంగెం వెంకటస్వామి. సగనముని వెంకటయ్య, ఇరిగేషన్ ఏ ఈ ఈ సతీష్, ప్రసన్న రాణి,మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, సర్వ రెడ్డి, రామకృష్ణ, సురేష్, శ్రీనివాసులు, రాజు,తదితరులు ఉన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో నూతన ఎంఈఓకు ఘన సన్మానం



**కల్వకుర్తి,తలకొండపల్లి,అక్టోబర్ 28,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** నూతనగా తలకొండపల్లి మండలనికి విద్యాధికారిగా (ఎంఈఓ) బాధ్యతలు స్వీకరించిన కేతవత్ చంప్ల నాయక్ ని బి జె వై ఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ షాల్వతో సన్మానిచడం జరిగింది.కార్యక్రమంలో పద్మ అనిల్ ముదిరాజ్, పద్మ గణేష్, శ్రీశైలం, మధు, సుధాకర్, రాజశేఖర్, నరసింహ పాల్గొన్నారు.

## శ్రీరాముని కృపతో ఈసారి తెలంగాణాలో రామరాజ్యం వస్తుంది

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

### భద్రాద్రి రాముణ్ణి దర్శించుకున్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యత్వ నమోదు జిల్లా ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి దర్శించుకున్నారు. వారితో పాటు మాజీ ఎంపీ సీతారాం నాయక్,కంటెస్టెడ్ ఎమ్మెల్యే ధర్మ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాముని కృపా కటాక్షం తో తెలంగాణా ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఉండాలని శ్రీవర్ధన్ రెడ్డి కోరారు. అదేవిదంగా శ్రీరాముని కృపతో ఈసారి తెలంగాణా లో రామరాజ్యం వస్తుందని అన్నారు.

## క్రాకర్స్ షాపులకు సంబంధిత శాఖల నుండి అనుమతి తప్పనిసరి

- క్రాకర్ దుకాణాలకు చిన్నపిల్లలు వచ్చినప్పుడు జాగ్రత్తగా వహించాలి
- ప్రతి ఒక్క షాప్ దగ్గర రక్షణ చర్యలు తీసుకోవాలి
- పండుగకు ఊరు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి
- కురవి ఎస్సై గండ్రాతి సతీష్.



**కురవి అక్టోబర్ 28 నవభూమి:** దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్, టపాకాయల దుకాణదారులు ఆయా శాఖల నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కురవి ఎస్సై గండ్రతి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రాకర్స్ దుకాణాల దుకాణాల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని చిన్న పిల్లలకు క్రాకర్స్ విక్రయించే సమయంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రతి షాప్ వద్ద అగ్ని పమాదం జరగకుండా నివారణ చర్యలతో పాటు ఇసుక బకెట్లను ఏర్పాటు చేయాలని కోరారు. నిబంధనలను అతిక్రమించిన షాపు ఓనర్లపై చట్టపర్యమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు అదేవిధంగా దీపాల పండుగకు ఇతర ఊర్లోకి వెళ్లేవారు ఇంట్లో విలువైన వస్తువులను ఉంచుకోవద్దని ఒకవేళ ఊరు వదిలి వెళ్తున్న క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ కొరవి గారికి సమాచారం అందించాలని దీంతో సదురు గ్రామాలలో గస్తీ పెంచుతామని ఆయన కోరారు. దీపావళి క్రాకర్స్ వాడుతున్న క్రమంలో గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని అపాయం జరగకుండా జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా పలు సూచనలు చెప్పారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**కౌడిపల్లి (నవభూమి):-** మండల పరిధిలోని తునికి, వెంకటాపూర్ (ఆర్), రైలాపూర్, మహమ్మద్ నగర్, కౌడిపల్లి, దేవులపల్లి, మర్రిచెట్టు తండా, ధర్మసాగర్, పాంపల్లి, బూరుగడ్డ, కంచన్ పల్లి, కొత్తచెరువు తాండ గ్రామాలలో సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పి ఎస్ సి ఎస్ సి మహమ్మద్ నగర్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మమ్మద్ నగర్ సెంటర్ వద్ద మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు భాగంగా వరి ధాన్యాన్ని కి అలాగే మక్కా జొన్నలకు బోనస్ ఎలాంటి షరతులు విధించకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వ హయాంలోనే దళారుల వారి నుండి రైతులను కాపాడేందుకు స్వయంగా ప్రభుత్వమే మద్దతు ధరను ప్రకటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు తడిసిన ధాన్యంతో పాటు చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ చినుముల చిన్నంరెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ చినుముల దుర్గ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా మాజీ ఎంపీటీసీ ఇలా ఫోరం మండల అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచులు అలమైపేట ఎల్లం చంద్రశేఖర్ గుప్తా, తలారి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ మాణిక్ రెడ్డి, మైపాల్ రెడ్డి, డైరెక్టర్ మల్లేశం యాదవ్, ఆర్ ఐ శ్రీహరి, నాయకులు అనిల్ కుమార్, నవీన్ కుమార్, సందీప్ కుమార్, రమేష్ గుప్తా, తోపాటు రైతులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీలు రాజకీయంగా ఎదగాలి

- జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ ప్రతిఫలాలు దక్కించుకోవాలి
- బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- హాజరైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సూర్య రావు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొంతుల సురేష్ కూమర్ ముదిరాజ్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రాష్ట్ర జనాభాలో అధిక శాతంగా ఉన్న బీసీలు రాజకీయాలలో రాణించాలని, రాజ్యాంగం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు బిసి ముఖ్య నాయకులు ఆశించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీలు రాజకీయంగా ఎదగాలనే అంశం పట్ల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు బీసీ రాష్ట్ర అధ్యక్షులు సూర్య రావు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొంతుల సురేష్ కూమర్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం బీసీలు ఎదగాలని, 2028 ఎన్నికల్లో బీసీ సీఎం కావాలని ఆశించారు. బీసీల ఓట్లతో ఏర్పాటు అవుతున్న ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలో బీసీ కుటుంబాలకు తగిన న్యాయం చేయలేకపోతున్నాయని అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బీసీల పాత్ర అధికంగా ఉండాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనపై కూడా వారు చర్చించారు. రానున్న ఎన్నికల్లో బీసీల మనుగడ స్పష్టంగా కనబరచాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొంతుల సురేష్ కూమర్, ఐ న్యూస్ చెక్కల శ్రీశైలం, టీజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లకి అదనపు పోలీస్ సిబ్బందిని ఇవ్వండి

## డీజీపీని కలిసి కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల,అక్టోబర్ 28,( నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** జడ్చర్ల పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలు, లావాదేవీలను దృష్టి లో ఉంచుకొని అదనపు పోలీస్ సిబ్బందిని మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు.ఈ మేరకు ఆయన సోమవారం రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ ను కలిసి కోరారు.జడ్చర్ల పట్టణంలో ప్రస్తుతం స్థానిక స్థానికేతరుల జనాభా 1.25 లక్షల దాకా ఉండగా ప్రతిరోజూ 30 వేల మంది పట్టణానికి రాక పోకలు సాగిస్తున్నారని అనిరుధ్ రెడ్డి చెప్పారు. జడ్చర్ల మండలం జనాభా కూడా లక్ష దాటిందన్నారు. జడ్చర్ల 44 వ నంబర్ జాతీయ రహదారి, 167 వ నంబర్ జాతీయ రహదారుల కూడలి గా ఉందని గుర్తు చేశారు. అలాగే రైల్వే ద్వారా పెద్ద సంఖ్యలో ఎగుమతి, దిగుమతులు కూడా జరుగుతున్న కారణంగా వాహనాల రాకపోకలు కూడా ఎక్కువగా ఉంటున్నాయని అభిప్రాయపడ్డారు.ఈ కారణంగానే జడ్చర్ల లో ఇప్పుడున్న ఒక్క పోలీస్ స్టేషన్ పై పని భారం పెరుగుతోందని, దీనివల్ల సమస్యలు పరిష్కరించడం లో ఇబ్బందులు పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల పట్టణంలో అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడానికి, వాహనాల రాకపోకలను నియంత్రించడానికి, ప్రజలకు మరింత మెరుగైన రక్షణ కల్పించడానికి అదనపు పోలీస్ సిబ్బంది కావాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు.కాగా ఈ విషయం గురించి సానుకూలంగా స్పందించిన డీజీపీ జితేందర్ ఈ విషయం గా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కు హామీఇచ్చారు.

# రుణ మాఫీ రైతులకు రుణాలు ఇప్పించాలని కలెక్టర్‌ను కలిసిన రాంపూర్ రైతులు

## ఎంవోసి ఎందుకు ఇవ్వలేదని డీసీవోపై కలెక్టర్ ఆగ్రహం



**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలం రాంపూర్ ప్రాథమిక సహకార సంఘంలో రుణమాఫీ పొందిన 106 మంది రైతులకు తిరిగి రుణాలు ఇప్పించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసిన లబ్ధిదారులందరికీ తిరిగి వెంటనే రుణాలు అందించాలని డీసీవో కరుణ ను ఆదేశించారు. మాపి జరిగిన 106 మంది రైతులకు వెంటనే సిఈఓ నుండి ఎన్ ఓ సి ఇప్పించాలని ఆమెకు సూచించారు.2021 నుండి 2024 వరకు ఎం సి మీటింగ్ సొసైటీ లో జరుగలేదని రైతులు, సొసైటీ డైరెక్టర్ లు కలెక్టర్ దృష్టికి తేగా డీసీఓ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న జిల్లా వ్యవసాయధికారి గోవిందును సమస్య ను పరిషరించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ , మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, జంగిటి పోచయ్య,కాశం శ్రీనివాస్, నాగరాజు,నెల్లి రాజు, శ్రీశైలం, సీఈఓ ఉశికే శివకుమార్, ఇంచార్జి శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

# తడిసిన ధాన్యంతో పాటు చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



**కౌడిపల్లి (నవభూమి):** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించి నేడు అధికారంలోకి వచ్చాక వరి ధాన్యంలో రకాలు వేరుచేసి ధాన్యాన్ని కొలతలు చేసి బోనస్ ఇస్తామనడం సరికాదని వరి మొక్కజొన్నలకు మద్దతు ధరతో పాటు బోనస్ తప్పకుండా ఇవ్వాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు మండల పరిధిలోని మహమ్మద్ నగర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తునికి, ముట్రాజ్ పల్లి వెంకటాపూర్ ఆర్, రైలాపూర్, కొత్తచెరువు తండా ,మఱ్రి చెట్టు తండా, మహమ్మద్ నగర్, కౌడిపల్లి ,వెల్మకన్న ,దేవులపల్లి ,ధర్మసాగర్, పాంపల్లి, బూరుగడ్డ, కంచనపల్లి, షేరితాండ గ్రామాలలో సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ముఖ్య అతిగా హాజరై సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా సునీత రెడ్డి వెంకట్రావుపేట్ గేటు వద్ద మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా వరి ధాన్యానికి మక్కజొన్నలకు బోనస్ ఎలాంటి షరతులు విధించకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే దళారుల వారి నుండి రైతులను కాపాడేందుకు స్వయంగా ప్రభుత్వమే మద్దతు ధరను ప్రకటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు తడిసిన ధాన్యం తో పాటు చివరి గింజ వరకు దాన్యం కొనుగోలు చేయాలని ఆమె అన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల టైం లోనే చేయాలని తర్వాత అభివృద్ధిపైనే కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలుముల చిన్నం రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరీ శ్రీనివాస్ రావు, మాజీ సిడిసి చైర్మన్ దుర్గారెడ్డి ,మాజీ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచులు అల్మాయిపేట ఎల్లం చంద్రశేఖర్ గుప్తా డిప్యూటీ, తాసిల్దార్ జహీర్, ఆర్ఐ శ్రీహరి, నాయకులు, , పోలా నవీన్ కుమార్, మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బెస్త అనిల్ కుమార్ ఊరట్ల శివ, సందీప్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మల్లేశం, రమేష్ గుప్తా, తునికి మాజీ ఉప సర్పంచ్ మాణిక్య రెడ్డి, రైలాపూర్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ సారా ప్రతాప్ గౌడ్ సొసైటీ సిబ్బంది వ్యవసాయ ఏఈఓలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూముల పేరిట రాజకీయ దందా..!

- ఇందిరమ్మ కమిటీల ఉద్దేశం ఏమిటో
- కమిటీలలో మహిళా సంఘాల సభ్యులే లేరు
- ఓ కమిటీలో అన్నదమ్ములు ఇద్దరికీ సభ్యత్వాలా..?
- లబ్ధిదారులను మళ్లీ ఎంపిక చేయాలని జీవో ఉందా..?
- కాంగ్రెస్ నాయకులే రాజకీయ దందా నడిపిస్తున్నారు..
- ఎమ్మెల్యే, ఆర్డీవోలు సమాధానం చెప్పాలి..
- షాద్ నగర్ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్ నటరాజన్ ఫైర్
- అర్హులను ఎంపిక చేసింది మేము కాదు.. అధికారులే, మున్సిపల్ చైర్మన్ నరేందర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరిగింది.. అధికారులు అర్హులని ఎంపిక చేశారు.. మంజూరులు కూడా జరిగిపోయాయి.. కానీ ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల పేరిట కొందరు కాంగ్రెస్ నాయకులు రంగంలోకి దిగి తిరిగి దరఖాస్తు చేసుకోవాలంటూ లబ్ధిదారులను భయపెడుతున్నారు.. ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ఫోటోలు అడుగుతూ ఇబ్బందులు పెడుతున్నారు.. దీనికి సంబంధించి ప్రభుత్వం ఏమైనా జీవో ఇచ్చిందా.. లేక కాంగ్రెస్ నాయకులు రాజకీయ దందా మొదలు పెట్టారా..? అన్న విషయంపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక ఆర్డీవో వెంకట మాధవరావులు స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎమ్మెస్ నటరాజన్ డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ నటరాజన్ మాట్లాడుతూ కొందరు కాంగ్రెస్ నాయకుల తీరు వల్ల పట్టణంలో ఇప్పటికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇల్లు మంజూరై పట్టాలు చేతికందే టైంలో తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని ప్రతి ఇల్లు తిరుగుతూ భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా తీసుకున్న నిర్ణయమా, లేక స్థానిక నాయకుల దందాలో భాగమా..? సమాధానం చెప్పాలన్నారు. లబ్ధిదారులను ఆధార్, రేషన్ కార్డులతో పాటు ఓటర్ గుర్తింపు కార్డు అడగడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి ఈ ఏడాది అక్టోబర్ 11వ తేదీన రోడ్ అండ్ డెవలప్మెంట్ శాఖ ద్వారా జీవో జారీ అయిందని, ఈ జీవో ప్రకారం వార్డుల వారీగా కౌన్సిలర్ చైర్మన్ గా, వార్డు అధికారితో కలిసి మహిళ సంఘం సభ్యులతో ఒక కమిటీని ప్రకటించారని, కానీ ఇప్పటిదాకా అది అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఓ మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసిందని అందులో మహిళా సభ్యులు ఎవరూ లేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలే కమిటీ సభ్యులుగా వార్డుల్లో తిరుగుతూ ఈ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1694 ఇళ్లకు గాను 1383 ఇండ్లు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. ఇందులో నాయకులకు ఎటువంటి సంబంధం లేకుండా అప్పటి తహసిల్దార్ గోపాల్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. ఎంపికలో లోపాలు ఉండడంతో తాము సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అధికారంలో ఉన్న పార్టీ లబ్ధిదారుల జాబితాను పరిశీలించి నిజంగా అనర్హులు ఉంటే వారి పేర్లు తొలగించవచ్చని సూచించారు. కానీ ఇవేవీ లేకుండా మంజూరైన వారిని కూడా తిరిగి దరఖాస్తు చేసుకోమనడం దారుణం అన్నారు. ప్రస్తుతం జారీ అయిన 1713 ఇళ్లకు సంబంధించి సీరియల్ నెంబర్లు తారుమారయ్యాయని చంద్రశేఖర్ అనే వ్యక్తి గత ఫిబ్రవరి 10వ తేదీన సమాచార హక్కు దరఖాస్తు చేసుకోగా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని గుర్తు చేశారు. అధికారుల జాబితాలో కేవలం 916 ఇళ్లకు సంబంధించి 766 మందికి మాత్రమే ఇల్లు మంజూరు అయినట్టు ఉందని, మిగతా వివరాలను ఎందుకు దాస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. నిర్మాణం జరిగిన ఇల్లు లబ్ధిదారుల ఎంపికదాకా వచ్చాక ఇప్పుడు ఈ గందరగోళం సృష్టించడానికి కారణం ఏమిటో అధికారులు, ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దయచేసి నిరుపేదలను ఇబ్బందులు పెట్టొద్దని అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి అర్హుల జాబితాను పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎప్పుడు అర్హులకు అందజేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇండ్లు మంజూరైన వాటిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని ఇందులో తామేమి అభ్యంతరం చెప్పలేదని పేర్కొన్నారు. పేదలకు న్యాయం చేయాలి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో నిరుపేదలకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ కోరారు. అనర్హులకు ఇల్లు కేటాయించేందుకు అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎంత మాత్రం అనుమతించలేదని, లబ్ధిదారుల విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. మంజూరులు కూడా పూర్తి అయ్యాక ఈ అడ్డుకునే ప్రయత్నాలు ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాగా పట్టణంలోని 12, 8, 27, 11, 18, 19, 24వార్డులలో అత్యధికంగా ఈ పరిస్థితి నెలకొని ఉందని కౌన్సిలర్లు తెలిపారు. టిఆర్ఎస్ నేతలు, కౌన్సిలర్లు యుగంధర్, రెటికల్ నందీశ్వర్, ప్రతాప్ రెడ్డి, ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, కానుగు అంతయ్య, కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, గౌస్, నేతలు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), చీపిరి రవి యాదవ్, సుధీర్, సలీం, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, గుండు అశోక్, నవీన్, శీలం శ్రీకాంత్, చెరుకు శివ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామి దేవాలయ ప్రతిష్ట ముహూర్తం పెట్టిన శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కి వచ్చిన శ్రీశ్రీ రేవల్లి రాజు శర్మ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీరామ మందిరం దేవాలయాల ప్రతిష్ట ముహూర్తం నవంబర్ 25, 26, 27 ,28 గా నిర్ణయించినారు. ఇట్టి ముహూర్తమును శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో ముహూర్తం పెట్టడం అయినది విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ గారి చేతుల మీదుగా ప్రతిష్ట జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు వేద పండితులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఆర్డీవో డి. వెంకట మాధవరావు డిఆర్ఓగా మహబూబాబాద్‌కు బదిలీ

### షాద్‌నగర్ ఆర్డిఓగా ఎన్ఆర్ సరిత




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్డీవో గా పనిచేస్తున్న డి. వెంకట మాధవరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎన్నికల విభాగంలో పనిచేస్తున్న ఎన్ఆర్ సరిత షాద్ నగర్ ఆర్డీవోగా బదిలీ అయ్యారు. ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులలో భాగంగా ఈ బదిలీలు జరిగాయి. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఆర్డీవో వెంకట మాధవరావు మహబూబాబాద్ డిఆర్ఓ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను వెలువరించింది. ఆయన నిజాయితీ గల వ్యక్తిగా మంచి పేరు సంపాదించుకున్నారు. ముక్కు సూటిగా మాట్లాడే తత్వం, నిబంధనలను నిక్కచ్చిగా పాటించే వ్యక్తిగా మాధవరావుకు మంచి పేరు ఉంది.

## కుక్కల దాడిలో 70 నాటు కోళ్ల మృతి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బాలానగర్ మండల పరిధిలోని భోదజానం పేట గ్రామంలో గల కోళ్ల ఫారం లో కుక్కల దాడిలో ఏకంగా 70 కోళ్లు చనిపోవడం జరిగిందని పామ్ యజమాని విక్రం రెడ్డి తెలిపారు. గ్రామంలో రోజురోజుకు వీధి కుక్కల బెడద ఎక్కువ అవుతుందని తెలిపారు. చంటి పిల్లలు వృద్ధులు భయాందోళన గురవుతున్నారని, వీధి కుక్కల భారి నుండి రక్షించాలని వేడుకుంటున్నారు. గతంలో సైతం వీధి కుక్కల వలన అనేకమంది బాధితులుగా ఉన్నారని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని వీధి కుక్కల నుండి కాపాడాలని గ్రామస్తులతో పాటు పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు



## గీత కార్మికులకు అండగా ఉంటా.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,అక్టోబర్ 28,(నవభూమిన్యూస్:-** గౌడ కార్మికులు ప్రమాదాల నుంచి రక్షించుకోవడానికి కాటమయ్య రక్షక కవచం ఉపయోగపడే విధంగా ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.సోమవారం కల్వకుర్తి,వెల్దండ మండలాలకు సంబంధించిన 56 మంది లబ్ధిదారులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డితో కలిసి గీత కార్మికులకు కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి కాటమయ్య రక్షక కవచం తిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు.గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు

**మందమర్రి అక్టోబర్ 28 నవభూమి:** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



తీసుకుంటున్నట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు. మందమర్రి సర్కిల్ పరిధిలో గతంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ఏరియాల్లో సోమవారం నేషనల్ హైవే అధికారులతో పరిశీలించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం,అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటును గురించి, ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను గురించి సంబంధిత అధికారులతో చర్చించారు.జాతీయ రహదారి దగ్గరలో గల గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని, రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ జి.రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ ఎస్.రాజశేఖర్, నేషనల్ హైవే అధికారులు సునీల్ ,మహేష్ పాల్గొన్నారు.

## జననేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన గద్దల రమేష్

**పాల్వంచ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల లో సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా, పిడమర్తి రవి పాల్గొని మాట్లాడుతూ పేదల పెన్నిధి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకు రావడానికి ఎంతో శ్రమించి, రాష్ట్రంలో అనతి కాలంలోనే అందరు అన్నగా పిలుచుకొనే జననేత గా ప్రఖ్యాతలు సంపాదించుకున్న మంత్రి పొంగులేటి నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని, అన్నారు.

## ముదిరాజ్ కులస్తులను బీసీడీ నంచి బీసీ ఏలోకి మార్చాల్సిందే

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ జానంపేట బాలయ్య ముదిరాజ్



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ కులస్థులను బీసీడీ నుంచి బీసీ ఏ జాబితాలోకి చేర్చాల్సిందేనని బోడ జానంపేట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజ్ కులస్థులను బిసి డి నుంచి ఏ జాబితాలోకి చేర్చాలని కోరారు. ముదిరాజ్ జనాభాలో మత్స్యవృత్తి, తోటల పెంపకం,ఇతర వృత్తులపైన జీవనం కొనసాగిస్తున్నా మిగతా వారు ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికములో దుర్భరమైన జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో "అభయహస్తం" లో హామీలు కొంత విశ్వాసాన్ని కలుగజేశాయని, అధికారములోనికి వచ్చి 6 మాసాలు పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారం చేయాలని కోరారు.తెనుగోళ్లను బి.సి. "డి" నుండి బి.సి. "ఏ" లోకి పునరుద్ధరణ చేసి తక్షణమ్మే బీసీ "ఏ"లో మార్చడం జరగాలని కోరారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం సమస్యను రాష్ట్ర బి.సి కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున కమిషన్ కు తగిన ఆదేశాలు జారీ చేసి పై హామీని అమలు చేయాలని సూచించారు. బీసీ కమిషన్ సర్వే కొచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ముదిరాజులము అని చెప్పాలని సూచించారు.

## జాతీయస్థాయి పరీక్షలో సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు



**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 28:** ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్) ఒలంపియాడ్ పోటీపరీక్షలో స్థానిక మమత ఆసుపత్రి రోడనందుగల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన 398 మంది విద్యార్థులు ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తదుపరి పరీక్ష 2 లెవెల్)కు అర్హత పొందారు. పాఠశాలలో 6నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మ్యాథ్స్ విభాగం(మ్యాట్) నుండి 134, ఫిజిక్స్ (ప్యాట్) నుండి 125, కెమిస్ట్రీ(చాట్) నుండి 139 మంది అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఈరోజు ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుండే విధంగా శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షలో అర్హత సాధించడం హర్షణీయమన్నారు. ఇందుకు శిక్షణ అందించిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డి.జి.యం. చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్. శర్మ, ఏడుకోండలు, నాగప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, ఐ.పి.ఎల్ ఇన్చార్జ్ రాజశేఖరరెడ్డి, డీన్స్ కె.వి.ఆర్, నవీన్, ఉ పాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విఐపి స్లీప్ మ్యాట్రెస్ ఘనంగా ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ మాభూమి ప్రతినిధి-** కర్మన్ గట్టు లో విఐపి స్లీప్ మ్యాట్రెస్ ప్రారంభోత్సవం ఏఐ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయాష్కి గౌడ్ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది మా షాపు యొక్క ప్రత్యేకతలు బోనల్ స్ప్రింగ్ ఐ రెసిలెన్స్ ఫోమ్ నాచురల్ లేటెస్ట్ అందుబాటులో ఉంటాయి